# మానవ వికాస వేదిక

## తెలంగాణా రాష్ట్ర 3 వ మహాసభలు

శ్రీ సాయిరూప గార్డెన్స్ ఫంక్షన్ హాల్, హుజురాబాద్, కరీంనగర్ జిల్లా

2019, డిసెంబర్, 14-15 తేదీలు

## 15-12-2019 న రాష్ట్ర సర్వసభ్య సమావేశానికి సమర్పిస్తున్న

## రాష్ట్ర కార్యదర్శి నివేదిక

మా.వి.వే. సభ్యులార ! మిత్రులారా !

2004, సెప్టెంబర్, 12 న మన సంస్థ, మానవ వికాస వేదిక ఏర్పడింది. ఈ 15 సంవత్సరాల కాలంలో, ఉమ్మడి రాష్ట్ర మహాసభలను 2005, 2008, 2010, 2013 సంవత్సరాలలో హైదరాబాద్, గోదావరి ఖని, బాటసింగారం (రంగారెడ్డి జిల్లా), హైదరాబాద్ లలో జరుపుకొన్నాం. తెలంగాణా రాష్ట్రం వచ్చాక, 2015, 2017 సంవత్సరాలలో హైదరాబాద్, కోదాడ (సూర్యాపేట జిల్లా) లలో మహాసభలు జరుపుకొని, 3వ రాష్ట్ర మహాసభలను ఇపుడు ఇక్కడ జరుపుకొంటున్నాం. మహాసభకూ మహాసభకూ మధ్యకాలం లో మనం ఏం చేసాం అనేదాన్ని సమీక్షించుకోవటానికి, ప్రతిమహాసభలోనూ కార్యదర్శి నివేదికను ప్రవేశ పెడు తున్నాం. 2017 సెప్టెంబర్ లో కోదాడ సభల తరువాత నుంచి మన సంస్థ ద్వారా జరిగిన కార్యక్రమాలను సంక్షిప్తం గా మీ ముందుంచుతున్నాను.

### 2017 సెప్టెంబర్ నుండి 2018 ఆగస్ట్ వరకు

1. **9-10, సెప్టెంబర్ -2017** : కోదాడ లో 2వ రాష్ట్ర మహాసభలు
2. **01, 02-10-2017** : కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో ప్రజాచైతన్య యాత్ర. 3పట్నాలు, 20 గ్రామాలలో 25చోట్ల వైజ్ఞానిక ప్రదర్శనలు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి.హనుమంతరావు రూప కల్పన, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.బుచ్చయ్య పర్యవేక్షణ లో రెండుజిల్లాల కార్యవర్గ సభ్యులు, కళాకారులు పాల్గొన్నారు.
3. **12-10 -2017 నుండి 28-02-2018** వరకు తెలంగాణలో మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టాన్ని తేవాలని డిమాండ్ చేస్తూ "ముఖ్యమంత్రికి లక్ష పోస్ట్ కార్డుల విజ్ఞప్తి"ఉద్యమం.
4. **29-10 -2017** : సిద్ధిపేట జిల్లాలో ప్రజాచైతన్యయాత్ర. రాష్ట్ర ప్రధాన కార్య దర్శి డి.హనుమంత రావు రూప కల్పన. జిల్లా కన్వీనర్ బి.గోవర్ధన్ పర్యవేక్షణ. మా.వి.వే. కళాకారులు నాస్తిక వెంకటస్వామి, జూల మోహన్, బి. శేఖర్, మొదలగు వారు పాల్గొన్నారు.
5. **29-10 -2017**: హుజురాబాద్ లో వరంగల్(అర్బన్)జిల్లా, కరీంనగర్ జిల్లా సర్వసభ్యసమావేశం.నూతన కార్యవర్గాల ఎంపిక.
6. **08-11-2017**: విజయవాడలో సాంస్కృతిక విప్లవ మహాకవి సి.వి.మృతి. రాష్ట్ర అధ్యక్షుడు బి.జార్జి, తుమ్మా భాస్కర్, బి. సాంబశివరావు స్వయంగా వెళ్లి నివాళులు అర్పించారు.
7. **09-11-2017**: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో మహాకవి సి.వి.మృతికి సంస్మరణ సభ. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.బుచ్చయ్య అధ్యక్షత. నాగరాజు, కుమారస్వామి, అమరేందర్, కొంకటిస్వామి, ఆర్. రమేష్, ఏ.సమ్మయ్య మొదలగువారు పాల్గొన్నారు.
8. **03-12-2017**: హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో సభ్యులసమావేశం. గ్రేటర్ హైదరాబాద్ శాఖ కొత్త కార్యవర్గం ఎంపిక. దేశదేశాల్లో మానవవాద వ్యాప్తిగురించి సాంబశివ రావు వివరించారు.
9. **06-12-2017**: పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ లో అంబేద్కర్ 61 వ వర్ధంతి సభ.రాష్ట్ర సహాయ కార్యదర్శి నాస్తిక వెంకట స్వామి, మోహన్, శ్యాం, శేఖర్, రవి వర్మ, కృష్ణ, లింగన్న మొదలగు వారు పాల్గొన్నారు.
10. **09-12-2017**: గోదావరి ఖనిలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నాస్తిక వెంకట స్వామి తోపాటు మరో 20 మంది మా.వి.వే. కళాకారులకు సన్మానం.
11. **5, 6, 7-01-2018** : తమిళనాడులోని తిరుచురాపల్లి లో ప్రపంచ నాస్తిక మహాసభలు. రాష్ట్ర కోశాధికారి ఎం.ఎన్.గుప్తా, సాంబశివరావు, బి.లీల హాజరయ్యారు.
12. **26-01-2018** : హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో కులనిర్మూలన సంఘ సమావేశం.మా.వి.వే.నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి.హనుమంతరావు, తుమ్మాభాస్కర్, సాంబశివరావు, చెన్నకేశవులు, విక్రం, స్వరాజ్యలక్ష్మి తదితరులు హాజరు.